

WWW.VIJAYAKERATAM.COM

RNI: APTEL/2010/34724

తెలుగు దినపత్రిక

విజయకెరటం

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY



సెప్టెంబర్ 19 శనివారం 2026 | సంపుటి : 18 | సంచిక : 226 | పేజీలు : 4 | వెల రూ. 1.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

SATURDAY SEPTEMBER 19 2026 | VOL:18 | ISSUE: 226 | PAGES:4 | Rs. 1:00 | EDITOR:MD. MaKsood Ahmed

22ఏ భూములపై సర్కార్ కీలక నిర్ణయం.. సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!

ఛైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్

ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం

భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన

క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి

పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ



తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. ఆ సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది.ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం

మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు

ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు

రెండు టీఎంసీ వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం

కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని ఈసీ ఆదేశం

పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ వర్గానికి మద్దతు ప్రకటించిన ఆయన.. బీజేపీ,

(మిగతా 2వ పేజీలో..)



సీఎం విజయ్‌పై నాని ప్రశంసలు.. 'పాన్ ఇండియా' ట్యాగ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు

విజయ్‌కి ప్రజల్లో ఉన్నది కేవలం స్టార్‌డమ్ మాత్రమే కాదన్న నాని

తమిళ ప్రజలు విజయ్‌ను తమ ఇంటి సభ్యుడిగా చూస్తారని ప్రశంస

ఆయన పాలన గొప్పగా సాగాలని ఆకాంక్ష



నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్' ప్రచారంలో భాగంగా చెన్నైలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో నాని చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

(మిగతా 2వ పేజీలో..)



నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

నందిగ్రామ్ బరి నుంచి తప్పుకున్న మమత వర్గం అభ్యర్థి

కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించిన

ఇండియా కూటమి ఐక్యత కోసమే ఈ నిర్ణయమన్న మమత

బీజేపీ ఒక జుమ్లా పార్టీ అని తీవ్ర విమర్శలు

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నందిగ్రామ్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. తమ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకున్న నేపథ్యంలో, బీజేపీకి వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి ఐక్యతను చాటేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే, మమత నేతృత్వంలోని

(మిగతా 2వ పేజీలో..)



కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి

2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న

తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు

(మిగతా 2వ పేజీలో..)

మా ఆస్తులు తీసుకుని రూ. 1,000 కోట్లు ఇవ్వండి: రేవంత్ కు కేటీఆర్ సవాల్

బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్న కేటీఆర్

హైదరాబాద్ అభివృద్ధి కోసం రాత్రంబవళ్లు ప్రయత్నించామని వెల్లడి

కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని అసత్య ప్రచారం చేశారని మండిపాటు

ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయడం వదిలేసి, బీఆర్ఎస్ నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా మారిందని ఆయన ఆరోపించారు.కేసీఆర్ కుటుంబం రూ. లక్ష కోట్లు

(మిగతా 2వ పేజీలో..)





విజయకేరళం
తెలుగు దినపత్రిక

సం పా దకీయం

యూపీఐపై కొత్త ఛార్జీలు.. భారం ఎవరిపై?

అక్టోబర్ 15 నుంచి రూ.2,000కు మించిన కొన్ని యూపీఐ వ్యాపార లావాదేవీలపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) అమల్లోకి రానుంది. ఈ ఛార్జీ వినియోగదారులపై నేరుగా విధించబోమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వ్యక్తి నుంచి వ్యక్తికి (P2P) జరిగే యూపీఐ చెల్లింపులకు ఎలాంటి ఎండిఆర్ ఉండదు. రూ.2,000 వరకు వ్యాపారి చెల్లింపులు కూడా ఉచితంగానే కొనసాగనున్నాయి. కొత్త విధానంలో రూ.2,000కు మించిన సాధారణ ్రూ2వీ లావాదేవీలపై 0.4 శాతం ఎండిఆర్ విధిస్తారు. రూ.75,000 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలకు ఈ ఛార్జీ గరిష్ఠంగా రూ.300కు పరిమితం కానుంది. ఈ రుసుము ప్రభుత్వం పన్నుగా వసూలు చేయదని, బ్యాంకులు, పేమెంట్ యాప్‌లు, ఇతర చెల్లింపు వ్యవస్థలోని భాగస్వాముల మధ్య పంచబడుతుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే వ్యాపారులపై పడే ఈ అదనపు వ్యయం చివరికి వినియోగదారులపై ప్రభావం చూపుతుందా అనే చర్చ మొదలైంది. ప్రభుత్వం మాత్రం ఎండిఆర్ భారాన్ని వినియోగదారులపై మోపకుండా పర్యవేక్షిస్తామని చెబుతోంది. కొత్త విధానం వల్ల దాదాపు 96 శాతం P2M యూపీఐ లావాదేవీలకు ప్రభావం ఉండదని కేంద్రం వెల్లడించింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదించిన Taxation and Other Laws (Amendment) Bill--2026 ద్వారా నిర్దిష్ట ఎలక్ట్రానిక్ చెల్లింపులపై రుసుములు విధించేందుకు చట్టపరమైన మార్గం ఏర్పడింది. అప్పట్లో ఇది వెంటనే యూపీఐపై ఛార్జీలు విధించే నిర్ణయం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పుడు మాత్రం అక్టోబర్ 15 నుంచి కొత్త ఎండిఆర్ విధానం అమల్లోకి వస్తోంది. యూపీఐ ద్వారా భారీ స్థాయిలో డిజిటల్ చెల్లింపులు జరుగుతున్న నేపథ్యంలో, ఈ కొత్త రుసుము విధానం భవిష్యత్తులో డిజిటల్ చెల్లింపులపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై చర్చ కొనసాగుతోంది. ప్రభుత్వం మాత్రం యూపీఐ వ్యవస్థ దీర్ఘకాలికంగా సుస్థిరంగా కొనసాగేందుకు

కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి)

నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

మా ఆస్తులు తీసుకుని రూ. 1,000 కోట్లు ఇవ్వండి: రేవంత్ కు కేటీఆర్ సవాల్

మొదటి పేజీ తరువాయి)

కొల్లగొట్టిందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఒక సంచలన ఆఫర్ విసిరారు. "మా కుటుంబ ఆస్తులన్నింటినీ ప్రభుత్వమే తీసుకుని, దానికి ప్రతిఫలంగా మాకు రూ. వెయ్యి కోట్లు ఇస్తే ఎక్కడ సంతకం పెట్టమన్నా పెడతాను. మిగిలిన రూ. 99,000 కోట్లతో ప్రజలకు ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అమలు చేయండి" అని సవాల్ చేశారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం, పెట్టుబడులను ఆకర్షించేందుకు తాము రాత్రింబవళ్లు ప్రయత్నిస్తే, తమపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భూకేటాయింపుల ఆరోపణలపై మాట్లాడుతుండగా, గతంలో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందంటూ అసత్య ప్రచారం చేశారని, కానీ ఇటీవల అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్‌కు ఉన్నది కేవలం 67 ఎకరాలేనని ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బెదిరేది లేదని, న్యాయపరంగానూ, రాజకీయంగానూ ఈ వేధింపులను ఎదుర్కొంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

మొదటి పేజీ తరువాయి)

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి సంచితా ప్రధాన్ అనూహ్యంగా తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామంతో తాము మరో అభ్యర్థిని బరిలోకి దించబోమని, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తామని మమతా బెనర్జీ వెల్లడించారు.ఈ సందర్భంగా మమత బెనర్జీ మాట్లాడుతూ, "మేము పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టడమే మా లక్ష్యం. ఇండియా కూటమికి మా పూర్తి సంఘీభావం ఉంటుంది" అని పేర్కొన్నారు. అంతకుముందు రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనకు ఫోన్ చేశారని, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సైతం మద్దతు తెలుపుతూ సందేశం పంపారని ఆమె వివరించారు. ఇదే క్రమంలో బీజేపీని ఒక 'జుమ్లా పార్టీ'గా ఆమె అభివర్ణించారు. రాష్ట్ర సచివాలయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన తర్వాత సంచితా ప్రధాన్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడం గమనార్హం. కాగా టీఎంసీలోని రెండు వర్గాలకు ఎన్నికల సంఘం కొత్త గుర్తులను కేటాయించింది. మమత వర్గానికి 'ఫుట్‌బాల్ ప్లేయర్', ప్రత్యర్థి వర్గానికి 'ఎన్వలప్' గుర్తులను కేటాయించిన సంగతి తెలిసిందే.

'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘం కలిసి ప్రతిపక్ష పార్టీలను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. 'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా' అంటూ విమర్శలు చేశారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఫ్లవర్స్ అండ్ గ్రాస్' గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు చేశారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతల ఆరోపణలేనని, ఎన్నికల సంఘం మాత్రం తన మధ్యంతర ఉత్తర్వుల్లో రెండు వర్గాల హక్కులను సమానంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.



సీఎం విజయ్‌పై నాని ప్రశంసలు.. 'పాన్ ఇండియా' ట్యాగ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి)

తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ రాజకీయ ప్రయాణంపై స్పందించిన నాని... విజయ్‌కి ప్రజల్లో ఉన్నది కేవలం స్టార్‌డమ్ మాత్రమే కాదని, దశాబ్ద కాలంగా ఆయన సంపాదించుకున్న ప్రజల నమ్మకమని కొనియాడారు. తమిళనాడు ప్రజలు విజయ్‌ను తమ ఇంటి సభ్యుడిగా భావిస్తారని, శాసనసభలో ఆయన మాట్లాడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చూశానని, అవి ఎంతో అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. రాబోయే కాలంలో కూడా ఆయన పరిపాలన ఇలాగే కొనసాగాలని, ప్రజల నమ్మకం నిజం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే సమావేశంలో 'పాన్ ఇండియా' బిరుదుపై నాని తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఒక హిందీ సినిమా ఘనవిజయం సాధిస్తే దానిని సాధారణంగా 'హిందీ సినిమా' అని మాత్రమే పిలుస్తారని, అదే దక్షిణాది సినిమాలు విజయం సాధిస్తే మాత్రం 'పాన్ ఇండియా సినిమా' అనే ప్రత్యేక లేబుల్ వేయడం తనకు నచ్చదని స్పష్టం చేశారు. తన చిత్రాలను కూడా అలా పిలవద్దని ఆయన ఆకాంక్షించారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన 'ది ప్యారడైజ్' సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



విజయకేరటం
తెలుగు దినపత్రిక
సెప్టెంబర్ । శనివారం । 19 । 2026

సమిష్టి కృషితో ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్

నల్లగొండ సెప్టెంబర్ 18 విజయ కెరటం ప్రతినిధి

శుక్రవారం ఉదయాదిత్య భవన్ లో 2026-27 ఖరీఫ్ ధాన్యం సేకరణ అమలు శాఖల అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గత రబీ, ఖరీఫ్ సీజన్లలో నల్గొండ జిల్లాలో అందరి సమిష్టి కృషితో విజయవంతంగా ధాన్యం సేకరణను పూర్తి చేయడం జరిగిందని, అలాగే 2026- 27 ఖరీఫ్ ధాన్యం సేకరణను కూడా విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. గతంలో తలెత్తిన సమస్యలను అధిగమిస్తూ రైతులను ఇబ్బందులు పెట్టే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ధాన్యం సేకరణను పూర్తి చేయాలన్నారు. ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలన్నారు.ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణ గత ధాన్యం సేకరణకు భిన్నంగా ఉంటుందని ,ముఖ్యంగా ఈ ఖరీఫ్ లో ధాన్యం సేకరణ పూర్తిగా ప్రభుత్వ సంస్థల ద్వారా మాత్రమే నిర్వహించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలుతోపాటు, ధాన్యాన్ని నిలువ ఉంచే గోదాముల నిర్వహణ ,హమాలీల నియామకం, ధాన్యం తరలించేందుకు రవాణా సౌకర్యాలు అన్ని ప్రభుత్వ శాఖలే చూసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విడత కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేసే లారీలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే ఓపియంఎస్ ఆన్లైన్ లో అనుసంధానించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అందువల్ల కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే గుర్తించిన గోడౌన్ల కు ధాన్యాన్ని పంపించాలని, హమాలీల ను కూడా ఆయా గోదాములవారీగా ముందే నియమించుకోవాలని, లారీ ట్రాన్స్పోర్టర్లు వారు ఏర్పాటు చేసే లారీల జాబితాను ముందే సమర్పించాలని, ఎట్టి పరిస్థితులలో లారీలు మార్చేందుకు అవకాశం లేదని, ఎక్కడైనా ట్రాన్స్ పోర్టర్లు ,డ్రైవర్లు లారీల సమస్యలను సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే లారీ ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సీజన్లో ధాన్యంలో నాణ్యత తేడా ఉంటుందని, అలాగే తేమశాతం రబీలో ఉన్నట్లుగానే వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల 17 శాతానికి తేమ మించకుండా ఉన్నట్లయితే వెంటనే కొనుగోలు చేసి గోదాములకు పంపించాలని, ఆ విధంగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సంవత్సరం సన్నధాన్యంతోపాటు, రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కూడా కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందని, కోర్సు వెరైటీ ధాన్యం కొనుగోలును అధికారులు ఛాలెంజ్ గా తీసుకొని పనిచేయాలని, ఇందుకు తగ్గట్టుగా ప్రణాళిక, నిర్వహణ కేంద్రాలు ,హమాలి, ఓపిఎంఎస్ అన్ని ముందే చూసుకోవాలన్నారు.కొనుగోలు కేంద్రాలను ఎలా నిర్వహించాలన్న విషయం కూడా క్షేత్రస్థాయిలో కేంద్రం నిర్వాహకులతో సమావేశమై ఆలోచించాలని చెప్పారు.మార్కెటింగ్ గోదాములతోపాటు పిఎసిఎస్ గోదాములను కూడా తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ విజయవంతంగా నిర్వహించడంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఒకరికొరకు సమన్వయంతో సహకరించుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.



క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎదురయ్యే సమస్యలను ముందే గుర్తించి వాటిని పరిష్కరించే అంశంపై ఆలోచించాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గత సీజన్లో తాలు, ట్రాన్స్పోర్ట్ ,హమాలి తదితర సమస్యలు ఎదురయ్యాయని ,ఈ సీజన్లో అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని, గత సీజన్లో ఏడు లక్షల 76000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఈ విడత గన్ని బ్యాగుల సంఖ్యను ముందే సరి చూసుకోవడం చాలా ముఖ్యమని, అలాగే లారీలకు కూడా జిపిఎస్ ఏర్పాటు చేస్తున్నందున ముందే లారీల జాబితాలను తయారు చేసుకోవాలని అన్నారు .ఈ నెల 30లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలను కల్పించి అక్టోబర్ 1న జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఈమెరకు మార్కెటింగ్ శాఖ ద్వారా ఆయా కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని పంపించడమే కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించాలని చెప్పారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 5 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ,ఈ సంవత్సరం 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రావచ్చని అంచనా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతు రామ్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎదురయ్యే సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ మమత, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, తదితరులు ధాన్యం సేకరణ పై శిక్షణ ఇచ్చారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, వ్యవసాయ అధికారులు, డిపిఎంలు, ఏపీఎంలు ,పిఎసిఎస్ సీఈవోలు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు, రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు, ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

జూనియర్ కళాశాల లో ల్యాబ్ కు అవసరమైన సామాగ్రి ఏర్పాటు చేయించిన మంత్రి





నల్లగొండ సెప్టెంబర్ 18 విజయకేరటం ప్రతినిధి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని సైన్స్ ల్యాబ్ కు అవసరమైన మరమ్మతులు చేపడతామని జిల్లా కలెక్టర్ బి.. చంద్రశేఖర్ తెలిపారు..తమ కళాశాలలోని సైన్స్ ల్యాబ్ పాతబడిపోయిందని, పెచ్చులు ఊడిపోతున్నాయని, అందువలన కొత్త ల్యాబ్ మంజూరు చేయాలని కళాశాల విద్యార్థినిలు గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయమై మంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి శుక్రవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలోని సైన్స్ ల్యాబ్ ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల కోరిక మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ఆదేశాల ప్రకారం సైన్సు ల్యాబ్ కు మరమ్మతులు చేపడుతామని చెప్పారు. ఇందుకు అవసరమైన అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ,కళాశాల ప్రిన్సిపల్ పద్మ ,తదితరులు ఉన్నారు.

జాబ్ మేళాకు ఆర్థిక సహాయం–అంజని సిమెంట్

మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ రాజు, హెచ్ఆర్ శ్రీమన్నారాయణ

సూర్యాపేట (విజయ కెరటం స్టేట్ బ్యూరో గౌస్)

మెగా జాబ్ మేళాకు అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ రూ. 5 లక్షల ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు సూర్యాపేట జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ (ఏపీసీల్) తన వంతు సహాయాన్ని అందించింది.అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. వెంకట్ రాజు నాయకత్వంలో కంపెనీ యాజమాన్యం రూ. 5,00,000/- ఐదు లక్షల రూపాయలను మెగా జాబ్ మేళా స్పాన్సర్‌షిప్‌గా అందించింది.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వారి భవిష్యత్తుకు తోడ్పడటం, సమాజ అభివృద్ధికి సహకరించడం పట్ల అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ ఎల్లప్పుడూ ముందుంటుందని కంపెనీ యాజమాన్యం తెలిపింది.ఈ మెగా జాబ్ మేళా ద్వారా స్థానికంగా ఉన్న అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించి, వారి ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది.యువత అభ్యున్నతి, ఉపాధి కల్పన మరియు సమాజ సంక్షేమం కోసం అంజని పోర్ట్‌లాండ్ సిమెంట్ లిమిటెడ్ తన సహకారాన్ని కొనసాగిస్తుందని కంపెనీ యాజమాన్యం హెచ్ఆర్ శ్రీమన్నారాయణ, గోపాలకృష్ణ, భారతి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

- **అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి -- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్..**



మండలాల వారీగా ముందే నియమించుకోవాలని, లారీ ట్రాన్స్పోర్టర్లు వారు ఏర్పాటు చేసే లారీల జాబితాను ముందే సమర్పించాలని, ఎట్టి పరిస్థితులలో లారీలు మార్చేందుకు అవకాశం లేదని, ఎక్కడైనా ట్రాన్స్ పోర్టర్లు ,డ్రైవర్లు లారీల సమస్యలను సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే లారీ ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సీజన్లో ధాన్యంలో నాణ్యత తేడా ఉంటుందని, అలాగే తేమశాతం రబీలో ఉన్నట్లుగానే వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల 17 శాతానికి తేమ మించకుండా ఉన్నట్లయితే వెంటనే కొనుగోలు చేసి గోదాములకు పంపించాలని, ఆ విధంగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సంవత్సరం సన్నధాన్యంతోపాటు, రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కూడా కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందని, కోర్సు వెరైటీ ధాన్యం కొనుగోలును అధికారులు ఛాలెంజ్ గా తీసుకొని పనిచేయాలని, ఇందుకు తగ్గట్టుగా ప్రణాళిక, నిర్వహణ కేంద్రాలు ,హమాలి, ఓపిఎంఎస్ అన్ని ముందే చూసుకోవాలన్నారు.కొనుగోలు కేంద్రాలను ఎలా నిర్వహించాలన్న విషయం కూడా క్షేత్రస్థాయిలో కేంద్రం నిర్వాహకులతో సమావేశమై ఆలోచించాలని చెప్పారు.మార్కెటింగ్ గోదాములతోపాటు పిఎసిఎస్ గోదాములను కూడా తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ విజయవంతంగా నిర్వహించడంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఒకరికొరకు సమన్వయంతో సహకరించుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు - మాజీ జెడ్పీటిసి తండు సైదులు గౌడ్

తిప్పర్తి సెప్టెంబర్ 18 విజయకేరటం ప్రతినిధి



మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద చంద్రం ఫౌండేషన్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పిల్లాపాపలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రిపాలెం సర్పంచ్ కొల్లు నాగయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పల్లె శేఖర్, వార్డు సభ్యుడు బొంత యాదయ్యతో పాటు పల్లె శేఖర్, బొంత ఎంకన్న, వరికుప్పల నరేష్, బొంత నరేష్, బొంత సైదులు, బొంత భాను ప్రసాద్, బొంత శేఖర్, బొంత శ్రీకాంత్, వల్ల ముత్తయ్య, ఆలకుంట్ల గణేష్, బొంత సాయి, బొంత వినయ్, బొంత శివకృష్ణ, బొంత యాదగిరి, బొంత కుమార్, పల్లపు కోబేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డు ఉన్న వారికి బిగ్ షాక్.. వీరి రేషన్ నిలిపివేత..!

Ration Card Holders Alert: రేషన్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన ఆదేశం జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ పీడీఎస్ పథకం వచ్చే నెల నుంచి అమలులోకి రానుంది. దీనితో రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో రేషన్ కార్డులు రద్దు కానున్నాయి. కనీసం ఆరు లక్షలకు పైగా కార్డులు రద్దు కానున్నాయని సమాచారం. ఆరు నెలలకు పైగా రేషన్ తీసుకోని కార్డుదారులపై ఈ ప్రభావం పడనుంది. ఆరు నెలలకు పైగా ఉపయోగించని కార్డులు 16 లక్షలకు పైగా ఉన్నాయి. ఉపయోగించని కార్డులను యాక్టివేట్ చేయడానికి, కేవైసీని అప్‌డేట్ చేయాలి. స్మార్ట్ పీడీఎస్ అనేది రేషన్ కార్డు సభ్యుల సమాచారాన్ని కేంద్రంగా నిల్వ చేయడానికి, క్షేత్రస్థాయి వరకు పంపిణీని పూర్తిగా పర్యవేక్షించడానికి రూపొందించిన ఒక ప్రాజెక్ట్.

ఆరు నెలలుగా రేషన్ తీసుకోలేదా?

ఈ చర్యలు ప్రధానంగా ఆరు నెలలకు పైగా రేషన్ తీసుకోని వారిని ప్రభావితం చేస్తాయి. ఆరు నెలలకు పైగా తమ రేషన్ వాటాను తీసుకోని వారి కార్డులు నిలిచిపోయే అవకాశం ఉంది. దీని తర్వాత కార్డులోని సభ్యులందరూ మూడు నెలల్లోగా ఇ-కెవైసిని పూర్తి చేయాలి. అప్పుడే రేషన్ పంపిణీని తిరిగి పొందవచ్చు.అంతేకాకుండా, ఒకే వ్యక్తి ఏదైనా రాష్ట్రంలో ఒకటి కంటే ఎక్కువ కార్డులలో ఉన్నారా లేదా అనే విషయాన్ని కూడా ఇది గుర్తిస్తుంది. ఒకవేళ అలా ఉంటే, వారి కార్డులు నిలిచిపోయే అవకాశం ఉంది. వారు మూడు నెలల్లోగా వఖ్‌జని కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ దశలో ఏ రేషన్ కార్డును ఉంచుకోవాలో నిర్ణయించి, మిగిలిన వాటి నుండి వారి పేరును తొలగించాలి. ఈ చర్యలు స్మార్ట్ పీడీఎస్ పథకం మొదటి దశలోని పసుపు, గులాబీ వర్గాలపై ప్రభావం చూపుతాయి. కేరళలో ఈ వర్గాలలో సుమారు 45,000 కార్డులు, 66,000 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి ఆరు నెలలకు పైగా రేషన్ అందలేదు. లక్షలాది నీలం, గోధుమ, తెలుపు కార్డులుదారులు కూడా ఆరు నెలల నుంచి రేషన్ తీసుకోలేదని గుర్తించారు అధికారులు. దీంతో వారి కార్డులను నిలిపివేసే అవకాశం ఉంది.



విజయకేరటం
తెలుగు దినపత్రిక

సుధీర్ రెడ్డికి నివాళులర్పించిన గుత్తా



దేవరకొండ సెప్టెంబర్ 18 విజయకేరటం ప్రతినిధి

దేవరకొండ మండలం పడమటపల్లి గ్రామం సీపీఐ పార్టీ నేత పల్లా నర్సింహా రెడ్డి గారి కుమారుడు పల్లా సుధీర్ రెడ్డి గారి దశదిన కార్యక్రమానికి హాజరై , ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు.

జిల్లా స్థాయిలో పర్యాటక రంగంపై కాంపిటేషన్స్

నల్లగొండ సెప్టెంబర్ 18 విజయకేరటం ప్రతినిధి



నల్లగొండ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారము ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలోని యువ టూరిజం క్లబ్ సభ్యులకు పర్యాటక రంగంపై అవగాహన కల్పిస్తూ 2047 వికసిత్ భారత్, రైజింగ్ ఆఫ్ తెలంగాణ సాధించుటకు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి విద్యాశాఖ ,పర్యాటక రంగ శాఖతో కలిసి ప్రమోషన్స్ చేస్తున్నది. ఇందులో భాగంగా పర్యాటక రంగంపై అవగాహన కలిగించుటకు జిల్లా స్థాయిలో ఐదు కేటగిరీలలో కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతున్నది. మొదటి కేటగిరిలో షార్ట్ ఫిలిం ,రీల్ కాంపిటేషన్ టూరిజం ప్రమోట్ చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం ,రెండవ కేటగిరీలో సాంగ్స్ ,డాన్స్ డ్రామా, స్కిట్స్ ,మూడవ కేటగిరీలో ఆర్ట్స్ మరియు క్రాఫ్స్ నాలుగవ కేటగిరీలో పర్యాటక ప్రాంతాల వద్ద ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడం ,ఐదవ కేటగిరిలో పర్యాటక ప్రాంతాలలో హెరిటేజ్ వాక్,ఫుడ్ ఫెస్టివల్ విభాగాలలో నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్గొండలో 22 -9 -2026 ను జిల్లా స్థాయి కాంపిటీషన్స్ నిర్వహించబడును అదేవిధంగా దేవరకొండ ఖిల్లా వద్ద మున్సిపల్ పార్క్ లో పాఠశాల జిల్లా స్థాయిల తేదీ 24 -09- 2026 ను జరుగును. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకుకి ఎంపిక చేయబడును . కళాశాల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులు ప్రతి ఒక్కరు తేదీ 22 -9- 2026 న ఉదయము 8:30 నిమిషాలకు రిపోర్ట్ చేయవలెను అని టూరిజం డిపార్ట్మెంట్ ఇంచార్జ్ అక్బర్ అలీ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు మరిన్ని సమాచారం కొరకు ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యార్థులు నర్సింగ్ గారు కళాశాల ఉపాధ్యాయులు నాగార్జున కాలేజ్ ఫోన్ నెంబర్ 9985930885, 8074487020 స్కూల్ లెవెల్ సమాచారం కొరకు ఫర్హాన్ గారు టూరిజ అడ్వైజర్ గారి ఫోన్ నెంబర్ 9966459755 సంప్రదించవలసినదిగా మహమ్మద్ అక్బర్ అలీ గారు జిల్లా టూరిజం మరియు ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ అధికారి గారు తెలియపరిచినరు.

కత్రినా కైఫ్‌పై ట్రోలింగ్.. మద్దతుగా నిలిచిన నటి సోనారికా

ప్రసవానంతరం బరువు పెరిగారంటూ కత్రినాపై ట్రోలింగ్

మహిళల శరీరంలో సహజసిద్ధమైన మార్పులను ప్రశ్నించడం బాధాకరమన్న సోనారికా

బిడ్డకు జన్మనివ్వడం అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని వ్యాఖ్య

బాలీవుడ్ ప్రముఖ నటి కత్రినా కైఫ్ ప్రసవానంతరం బరువు పెరిగారంటూ సోషల్ మీడియా వేదికగా సాగుతున్న విమర్శలు, ట్రోలింగ్‌పై టాలీవుడ్, బాలీవుడ్ నటి సోనారికా భడోరియా తీవ్రస్థాయిలో స్పందించారు. మాతృత్వం పొందిన మహిళల శరీరంలో వచ్చే సహజ సిద్ధమైన మార్పులను ప్రశ్నించడం, వారి రూపాన్ని బట్టి విమర్శించడం అత్యంత విచారకరమని పేర్కొంటూ కత్రినాకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ సామాజిక మాధ్యమాల్లో సుదీర్ఘ పోస్ట్ చేశారు.బిడ్డకు జన్మనివ్వడం అనేది అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని, ఆ సమయంలో మహిళ శరీరం ఎన్నో మార్పులకు లోనవుతుందని సోనారికా గుర్తుచేశారు. ఒక నటిగా సమాజంలో ఎంతటి గుర్తింపు ఉన్నప్పటికీ, ఆమె ప్రసవం తర్వాత ఎలా కనిపిస్తోంది లేదా ఎంత బరువు పెరిగింది అనే దానికంటే ఒక బిడ్డకు జన్మనివ్వడానికి ఆమె పడిన శ్రమను, గడిపిన నిద్రలేని రాత్రులను అర్థం చేసుకోవడం ముఖ్యమని చెప్పారు. మాతృత్వం కోసం సర్వస్వం త్యాగం చేయాలని కోరుకునే ఈ ప్రపంచం, ప్రసవానంతరం మహిళ శరీరం మారకూడదని ఆశించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.ఈ తరహా ట్రోలింగ్ వల్ల ప్రసవానంతరం మహిళలు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉందని, నెటిజన్లు కాస్త సున్నితంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. 'జాదుగాడు', 'స్పీడున్నోడు', 'ఈడోరకం-ఆడోరకం' వంటి తెలుగు చిత్రాలతో గుర్తింపు పొందిన సోనారికా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.



చండూర్ పోలీస్ స్టేషన్,సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







నల్లగొండ సెప్టెంబర్ 18 విజయ కెరటం ప్రతినిధి

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలి -- జిల్లా ఎస్పీ.. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు శుక్రవారం చండూర్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న జిల్లా ఎస్పీ గారికి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డు గదులు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను ఎస్పీ గారు పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులు, కోర్టు కేసుల వివరాలను పరిశీలించి, కేసుల దర్యాప్తు పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. అలాగే స్టేషన్‌లోని క్రైమ్ రిజిస్టర్, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, సీడీ ఫైల్స్, కోర్టు కేసుల రికార్డులు, స్టేషన్ రికార్డులు, బీట్ బుక్స్ తదితర రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, గతంలో నేరాలు జరిగిన ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరమైన పరిధిలో తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చోట్ల బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన అంశాలను కూడా జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు, సెలవులు, వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకుని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు తెలిపారు. ఈ వార్షిక తనిఖీలో ఎస్పీ గారి వెంట నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, చండూర్ సీఐ రాము, డి.సి. ఆర్.బి సిఐ శ్రీను నాయక్,ఎస్.ఐ శివకుమార్ సంబంధిత పోలీస్ అధికారులు, చండూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు..

రానున్న కొద్ది రోజుల్లోనే నల్లగొండ అన్ని రంగాలకు ప్రత్యేక హబ్‌గా మారనుంది మంత్రి

హైదరాబాద్ సెప్టెంబర్ 18 విజయ కెరటం ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం హైదరాబాద్ తర్వాత ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నల్లగొండ అభివృద్ధికి కృత నిశ్చయంతో ఉన్నాం అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక సదుపాయాలు ఉండేలా నల్లగొండ జిల్లా మోడరన్ ఆర్టీసీ బస్ స్టాప్ ఉండాలి రద్దీకి అనుగుణంగా బస్సుల రాకపోకలు సులభతరం అయ్యేలా ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్స్,ప్లాట్ఫారాలు,వెయిటింగ్ హాల్స్, సరిపడా పార్కింగ్,మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి బస్ స్టాప్ పైన మల్టీప్లెక్స్,అత్యాధునిక ఏర్పాట్లు చేయాలి విద్యుత్ ఆదా అయ్యేలా సోలార్ ఏర్పాటు చేయాలి దసరా ముందు మోడరన్ బస్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసేలా ఆర్టీసీ ఎండీ చర్యలు చేపట్టాలి ఈ బస్ స్టాప్ ఆధునీకరణ వల్ల ఆర్టీసీకి దాదాపుగా 85లక్షల ఆదాయం నల్లగొండ జిల్లా ఆర్టీసీ బస్ స్టాప్ ఆధునీకరణ సమీక్షా సమావేశంలో రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హైదరాబాద్: రానున్న కొద్ది రోజుల్లోనే నల్లగొండ ప్రత్యేక హబ్ గా మారనుందనీ,అందుకు అనుగుణంగా హైదరాబాద్ తర్వాత ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నల్లగొండ అభివృద్ధికి కృత నిశ్చయంతో పనిచేస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో ఇప్పటికే నల్లగొండను మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నామని స్పష్టం చేశారు. అందులో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక సదుపాయాలు ఉండేలా నల్లగొండ జిల్లా ఆర్టీసీ బస్ స్టాప్ ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బస్ స్టాప్ ఆధునీకరణపై అసెంబ్లీలోని తన ఛాంబర్లో శుక్రవారం ఆర్టీసీ అధికారులు,కన్సల్టెన్సీ ప్రతినిధులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ స్టాప్ ఆధునీకరణకు సంబంధించిన నమూనాను కన్సల్టెన్సీ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా నమూనాలో పలు మార్పులు చేయాలని కన్సల్టెన్సీ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నల్లగొండ బస్ స్టాప్ ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటుంది.అందుకు అనుగుణంగా బస్సుల రాకపోకలు సులభతరం అయ్యేలా ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్స్,ప్లాట్ఫారాలు,వెయిటింగ్ హాల్స్,సరిపడా పార్కింగ్,మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆర్టీసీకి లాభం కలిగించేలా గ్రౌండ్,మొదటి అంతస్తులో షాపింగ్ మాల్ ఏర్పాటు చేయాలని,ప్రజలకు వినోదాన్ని అందించేందుకు రెండవ అంతస్తులో మల్టీప్లెక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ పై విద్యుత్ భారం పడకుండ బస్ స్టాప్ పై భాగంలో సోలార్ ఏర్పాటు చేయాలన్నారు. దసరాకు 2రోజుల ముందు శంకుస్థాపన చేసుకునేలా అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆర్టీసీ ఎండీ, అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. నిర్మాణ సమయంలో ప్రయాణికులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బస్ స్టాప్ ఆధునీకరణ తరువాత షాపుల రెంట్ల ద్వారా ఆర్టీసీకి 85 లక్షల వరకు ఆదాయం చేకూరే అవకాశం ఉందని కన్సల్టెన్సీ ప్రతినిధులు మంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి,ఆర్టీసీ అధికారులు, కన్సల్టెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



ఎం.ఎస్.సుబ్బులక్ష్మి బయోపిక్.. ఎప్పుడొస్తుందో చెప్పేసిన నిర్మాత అల్లు అరవింద్!

ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, భారతరత్న అవార్డు గ్రహీత ఎం.ఎస్.సుబ్బులక్ష్మి జీవితంపై తెరకెక్కుతున్న బయోపిక్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ఎంఎస్ - ఏ లెగసీ ఆన్ స్క్రీన్' పేరుతో రూపొందుతున్న ఈ సినిమా విడుదల తేదీపై నిర్మాత అల్లు అరవింద్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. వచ్చే ఏడాది ఆగస్టు తర్వాత ఎప్పుడైనా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.చెన్నైలోని మ్యూజిక్ అకాడమీలో జరిగిన సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో అల్లు అరవింద్ ఈ విషయాన్ని వెల్లడించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. అనిరుధ్ సంగీతం అందించనున్నారు.ఎం.ఎస్.సుబ్బులక్ష్మి జీవితాన్ని కేవలం ఓ గొప్ప గాయని కథగా కాకుండా.. ఆమె వ్యక్తిగత జీవితంలోని మానవీయ కోణాన్ని చూపించాలనుకుంటున్నట్లు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెలిపారు. ఇందుకోసం తమ బృందం ఏడాదిగా ఆమె జీవితంపై పరిశోధన చేస్తోందని చెప్పారు.ఆమె సాధించిన భారతరత్న, ప్రపంచవ్యాప్తంగా చేసిన కచేరీలు మాత్రమే కాకుండా.. ఓ కుమార్తెగా, కళాకారిణిగా, మహిళగా ఆమె ఎదుర్కొన్న విజయాలు, వైఫల్యాలు, త్యాగాలను సినిమాలో చూపించనున్నట్లు తెలిపారు.నేటి తరం యువతకు ఆమె జీవితం ఎంతో స్ఫూర్తినిస్తుందని గౌతమ్ అన్నారు. ప్రస్తుతం లైక్స్, షేర్స్, సబ్‌స్క్రైబర్లతో విజయాన్ని కొలుస్తున్న పరిస్థితుల్లో.. ఎం.ఎస్.సుబ్బులక్ష్మి క్రమశిక్షణ, సహనంతో జీవితకాలంలో సాధించిన గొప్పతనం యువతకు బలమైన సందేశమని పేర్కొన్నారు.గీతా ఆర్ట్స్, రాక్‌లైన్ ఎంటర్‌టైన్‌మెంట్, బన్నీ వాస్ వర్క్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528